# శ్రీనిధిలో 4 కోట్ల అవకతవకలు?

**-ఐదు గ్రామాల్లో ఆరోపణలు**




**టీ మీడియా,ఫిబ్రవరి28, సింగరేణి(కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి మండల పరిధిలోని మోట్లగూడెం, పేరుపల్లి, మాదారం, కారేపల్లి(సింగరేణి), విశ్వనాధపల్లి గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల, శ్రీనిధి నిధుల వినియోగంపై 4 కోట్ల రూపాయల మేర అవకతవకలు జరిగినట్టుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిధుల మంజూరు, లబ్ధిదారుల ఎంపిక, ఖాతాల నిర్వహణలో పారదర్శకత లేకపోయిందని గ్రామస్థులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.కొన్ని సంఘాలకు సంబంధించిన లావాదేవీల వివరాలు సభ్యులకు అందుబాటులో లేవని, సమావేశాల నమోదు సక్రమంగా జరగలేదని ఆరోపణలు ఉన్నాయి. “తీగ లాగితే డొంక కదులుతున్నట్టుగా” రోజుకో అంశం బయటపడుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. అయితే ఈ ఆరోపణలపై మిగతా 3లో

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 30
సంచిక : 160
పేజీలు : 3
ఆదివారం, మార్చి 01, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# దేశానికి ట్రంప్‌తోనూ ప్రమాదం

- ఖమ్మం బోసు బొమ్మ సెంటర్లో యర్రా శ్రీకాంత్ విగ్రహావిష్కరణ... బహిరంగ సభలో సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు
- యర్రా శ్రీకాంత్ విగ్రహావిష్కరణ సందర్భంగా త్రీ టౌన్ లో రెడ్ షర్ట్స్ అండ్ శారీస్ ధరించి 'యర్రా' కవాత్





**నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి**

మోడీ పాలనలో దేశానికి ప్రమాదం ఏర్పడిందని సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం ప్రమాదంలో పడ్డాయన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నుంచి ప్రమాదం ఏర్పడింది అని తెలిపారు. మహిళలు, దళితులు, మైనార్టీల పరిస్థితి ప్రమాదకర స్థితికి చేరిందన్నారు. దేశం ఇన్ని ప్రమాదాల మధ్య నలుగుతున్న నేపథ్యంలో కమ్యూనిస్టులు ప్రజల మధ్యన పనిచేస్తూ... ప్రజలను మేల్కొల్పాలని పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజలను అంటిపెట్టుకొని పని చేసే వారే నిజమైన కమ్యూనిస్టులని పేర్కొన్నారు. అటువంటి వారిలో ఒకరు యర్రా శ్రీకాంత్ అని చెప్పారు. శ్రీకాంత్ స్ఫూర్తితో ప్రజాతంత్ర ఉద్యమాలను నిర్మించాలన్నారు. ఖమ్మం నియోజకవర్గ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన స్థానిక బోసుబొమ్మ సెంటర్లో శనివారం ఏర్పాటు చేసిన యర్రా శ్రీకాంత్ విగ్రహావిష్కరణ బహిరంగ సభకు రాఘవులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం దివాళా తీయిస్తోందని అన్నారు. రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి... దిగుమతి సుంకం లేకుండా అమెరికా నుంచి వివిధ పంట ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ ప్రైవేటీకరణలో భాగంగా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని తెలిపారు. ఇటువంటి చర్యలను వ్యతిరేకించకపోతే భవిష్యత్తులో రీచార్జ్ చేయకపోతే కరెంటు కట్ అవుతుందని హెచ్చరించారు.

**ప్రజా జీవనంలో అన్ని పార్శ్వాలను కమ్యూనిస్టులు స్పృశించాలి..**

కమ్యూనిస్టులపై నమ్మకం కుదరాలంటే ప్రజా జీవనంలోని అన్ని పార్శ్వాలను స్పృశించాలని రాఘవులు సూచించారు. అలా పని చేశారు కాబట్టే శ్రీకాంత్ ప్రజల మనస్సులో చిరస్థాయిగా... మనకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. బూర్జువా పార్టీలు రకరకాల రూపాల్లో ప్రజలను ఆకర్షిస్తాయని, కులమత భావాలను రెచ్చగొట్టడమే కాకుండా... అవసరమైతే మోడీ లాగా దౌర్జన్యాలకు దిగైనా ప్రజలను తమ మార్గంలోకి తెచ్చుకుంటాయని చెప్పారు. కమ్యూనిస్టులు ప్రజల్లో ఉండి ఇటువంటి వాటిని తిప్పి కొట్టాలని, ప్రజా మార్గం పట్టాలని పిలుపునిచ్చారు. అలా పని చేశారు కాబట్టే శ్రీకాంత్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు.

**దేశానికి ట్రంప్ ప్రమాదం**

దేశానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో ప్రమాదం పొంచి ఉందని రాఘవులు హెచ్చరించారు. రైతుల ప్రయోజనాలను దెబ్బతీసేందుకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి దిగుమతి సుంకం లేకుండా పంట ఉత్పత్తులను దేశంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. కోడి కాళ్లు, సోయాబీన్, మొక్కజొన్నలు, పాల ఉత్పత్తులు, మిర్చి, పసుపు తదితర అమెరికా పంట ఉత్పత్తులను దేశం దిగుమతి చేసుకోవడం ద్వారా పౌల్ట్రీ, డెయిరీ రంగాలు దివాళా తీస్తాయన్నారు. 38 శాతం గా ఉన్న పాడి రైతులతో పాటు కౌలు రైతులు తీవ్రంగా దెబ్బతింటారని హెచ్చరించారు.

**24న 'ఉపాధి' చట్టం రద్దుకు వ్యతిరేకంగా ర్యాలీ**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దును వ్యతిరేకిస్తూ మార్చి 24న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో భారీ బహిరంగ సభ, ర్యాలీ నిర్వహించనున్నట్లు రాఘవులు తెలిపారు. దేశంలో వైషమ్యాలు సృష్టించే కేంద్రప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అలాంటి పోరాటాలను నిర్మించారు కాబట్టే శ్రీకాంత్ చిరస్మరణీయునిగా నిలిచారని అన్నారు.

**సీపీఐ(ఎం) పోరాట ఫలితంగానే పేదలకు ఇండ్ల పట్టాలు**

సీపీఐ (ఎం) పోరాట ఫలితంగానే ఖమ్మంలోని 6,670 మంది పేదలకు ఇండ్ల పట్టాలు వచ్చాయని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ఈ పోరాటంలో శ్రీకాంత్ కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. త్రీ టౌన్ పరిరక్షణ కమిటీకి నేతత్వం వహించారని, ప్రజా ఉద్యమాల కోసం నిరంతరం తపించారని అన్నారు. భూదాన్ భూముల్లో పదేండ్లుగా పేదలు ఉంటుంటే ఏమి చేశారని? ఇప్పుడు ఇండ్లను కూల్చడం ఏంటి అని ప్రశ్నించారు. శ్రీకాంత్ వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పార్టీని కంటికి రెప్పలా కాపాడుకున్న నేత అని కొనియాడారు. బోసు బొమ్మ సెంటర్ భవిష్యత్తులో శ్రీకాంత్ సెంటర్ గానూ మారాలని ఆకాంక్షించారు.

**'యర్రా' కవాత్..**

శ్రీకాంత్ విగ్రహావిష్కరణ సందర్భంగా ఖమ్మం గాంధీచౌక్ నుంచి బోసు బొమ్మ సెంటర్ వరకు రెడ్ షర్ట్స్, శారీస్ ధరించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మనవళ్ళు ప్రదర్శించిన కర్ర సాము ఆకట్టుకుంది. సెంటర్ లో ఏర్పాటుచేసిన శ్రీకాంత్ విగ్రహాన్ని బీవీ రాఘవులు ఆవిష్కరించారు. శ్రీకాంత్ ను అంతిమ గడియల నుంచి కాపాడేందుకు యజత్నించిన వారిలో ఒకరైన మధురై ఎంపీ వెంకటేష్ ఈ వైగ్రహావిష్కరణకు రావాల్సి ఉందని, మార్చి నెలలో ఆరు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో తమిళనాడులోనూ ఎలక్షన్స్ జరుగుతున్న దష్ట్యా ఆయన రాలేకపోయారని వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, మాదినేని రమేష్, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, పి.సోమయ్య, ఎం.సుబ్బారావు, చింతలచెరువు కోటేశ్వరరావు, సత్తుపల్లి, మధిర డివిజన్ కార్యదర్శులు శీలం సత్యానారాయణ రెడ్డి, మడుపల్లి గోపాల్‌రావు, కార్పొరేటర్లు యర్రా గోపి, యల్లంపల్లి వెంకట్రావు, శ్రీకాంత్ సతీమణి యర్రా సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా సామాజిక, ఆర్థిక సర్వే

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-అర్హులైన పేదలకు స్థలం, ఇండ్లు**



**టీ మీడియా ఫిబ్రవరి28 , ఖమ్మం:**ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్లలో ఫిబ్రవరి 24న భూదాన్ భూములలో చేపట్టిన ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో ఇండ్లు కోల్పోయిన వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే ముమ్మరంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని 21 మంది తహశీల్దార్లకు సంబంధిత వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే చేపట్టి, యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని శుక్రవారం ఆదేశాలు జారీ చేయగా, ఇప్పటి వరకు ఖమ్మం అర్బన్ మండలానికి చెందిన 182 మంది, ఖమ్మం జిల్లాలోని ఇతర మండలాలకు చెందిన వారు 340 మంది ఉన్నారని, అలాగే రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు చెందినవారు 107 మంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు ముగ్గురు ఉన్నట్లు తెలిపారు.సర్వే ప్రక్రియ కొనసాగుతుందని, యుద్ధప్రాతిపదికన పూర్తికి చర్యలు చేపట్టినట్లు, పూర్తి అయిన తర్వాత అర్హులకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నివాస స్థల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు చర్యలు మిగతా 3లో

# శ్రీరామనవమికు పక్కా ఏర్పాట్లు

**-జిల్లా కలెక్టర్ అంకిత్**

**టీ మీడియా ఫిబ్రవరి28 , భద్రాద్రి కొత్తగూడెం** :27, 28 తేదీలలో జరగనున్న శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవం, మహా పట్టాభిషేక ఉత్సవాలకు సంబంధించి అన్ని శాఖల అధికారులు ముందస్తుగా అప్రమత్తమై, పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను సిద్ధం చేయాలని శనివారం సంబంధిత అధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ సమీక్షా సమావేశంలో ఆయన దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భద్రాచలంలో పర్యటించి ఏర్పాట్లపై సమీక్షించనున్న నేపథ్యంలో, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన పనులపై భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్టకు పలు సూచనలు చేశారు.

ముఖ్యంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ పరిసరాలు, క్యూలైన్లు మరియు కళ్యాణ వేదిక వద్ద పారిశుద్ధ్య నిర్వహణకు పకడ్బందీ ప్రణాళికను సిద్ధం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భక్తుల దాహార్తిని తీర్చేందుకు తాగునీటి కుళాయిలు, వాటర్ ప్యాకెట్ల సేకరణ వంటి పనులను ముందస్తుగానే పూర్తి చేయాలని, ఆలయ ఈవో దామోదర్ రావు పర్యవేక్షణలో విద్యుదీకరణ, ఆలయ సుందరీ కరణ



పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. భక్తుల ఆరోగ్య భద్రత కోసం వైద్య ఆరోగ్య శాఖ క్యూలైన్ల వద్ద వైద్య శిబిరాలను, అవసరమైన మందులు మరియు సిబ్బందిని సిద్ధం చేసుకోవాలని, మిగతా 3లో



## సిసి రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమం

**టీ మీడియా ఫిబ్రవరి28 ,తిరుమలాయపాలెం** :తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామంలో శనివారం నాడు సీసీ రోడ్ల కార్యక్రమాన్ని జల్లేపల్లి గ్రామ సర్పంచ్ అన్నపర్తి రవి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ దగ్గర నుండి గ్రామ అభివృద్ధిని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండలంలోని జల్లేపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అత్యధిక నిధులు మంజూరు చేస్తూ సహకరిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రేఖా భద్రకాళి వార్డ్ నెంబర్ ఎలక వీరస్వామి, తేజావత్తు ఉపేందర్, అరవపల్లి పుల్లయ్య, దడిదల హరీష్, గాదరి మస్తాన్, గుర్రాల రామన్న, గాదరి వెంకన్న చింతల బిక్షం, డాక్రా మహిళ కాబోయన మౌనిక, తదితరులు పాల్గొన్నారు.



## భవ్య యజమాన్య నిర్లక్ష్య వైఖరి

### సిఐటియు కొవ్వొత్తుల ర్యాలీ..

**టీ.మీడియా,ఫిబ్రవరి28 ,చింతూరు:**104 ఉద్యోగుల పట్ల భవ్య యజమాన్యం వేధింపు చర్యలను ఆపాలని బఫర్ స్టాక్ ను కొనసాగించాలని అరవింద సంస్థ నుండి భవ్య హెల్త్ కేర్ 104 ఉద్యోగులను తిరిగి విధుల్లో తీసుకోవాలని ఉద్యోగులపై వేధింపు చర్యలు విడనాడాలని భవ్య అరవింద సంస్థ చివరిసారిగా వేతనాలు ఇవ్వకుండా ప్రతినెల జీతాలు తగ్గిస్తుందని 15 క్యాజువల్ దీవులను రద్దు చేయటం అన్యాయమని యజమాన్యం వేధింపులను ఆపాలని 10 లక్షల బీమా సౌకర్యం వర్తింపజేయాలని 104 ఉద్యోగుల పట్ల ప్రభుత్వం భవ్య సంస్థతో చర్చలు జరిపి సిబ్బందిని విధుల్లో తీసుకోవాలని, అరవిందో సంస్థ జీవో నెంబర్ 7 ప్రకారం 18500 వేతనం కొనసాగించాలని సిఐటియు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీలో సిఐటియు ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చర్చలు జరిపి 104 ఉద్యోగులకు న్యాయం జరిగేంత వరకు పోరాటాలు కొనసాగిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది పాల్గొన్నారు.

## పాలేరులో బంగారు

## మైసమ్మ తల్లి గుడి శంకుస్థాపన

**టీ మీడియా ,ఫిబ్రవరి 29 ,కూసుమంచి:**అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం పాలేరు గ్రామ ఎస్సీ కాలనీ ( మాదిగ ) యందు బంగారు మైసమ్మ తల్లి నూతన గుడి నిర్మాణంకి శనివారం శంకుస్థాపన జరిగింది ఈ మహోత్సవాన్ని తొలుత పసుపు, కుంకుమ, నవధాన్యాలు, నవరత్నాలు, పూలు వేసి భూమి పూజ నిర్వహించారు పాలు, పెరుగు, నెయ్యి, తేనే పంచామృతాలతో శంఖుకు అభిషేకం చేశారు. వేద పండితులు కొమ్మభట్ల చంద్రశేఖర్ శాస్త్రి , శిష్య బృందం వేదమంత్రాల నడుమ కుల పెద్దలు, ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం శంఖు ని కాలనీలో డప్పు వాయిద్యాలతో ఊరేగించారు ఈ సందర్భంగా యువత కేరింతలు కొడుతూ నృత్యాలు చేశారు ఈ కార్యక్రమంలో పెద్ద మాదిగలు గోపె వెంకన్న లు, కుల పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# సాయి ఎక్సలెంట్ స్కూల్ లో మెగా సైన్స్ ఫెయిర్



**టి మీడియా, ఫిబ్రవరి 28,జూలూరుపాడు**:ప్రముఖ భారతీయ శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత సి. వి. రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ రోజును పురస్కరించుకొని మండల కేంద్రంలోని సాయి ఎక్సలెంట్ పాఠశాలలో మెగా సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ లేళ్ళ వెంకటరెడ్డి, జూలూరుపాడు ఎస్సై రవి, జెఎన్‌టియుహెచ్ జెఎసి చైర్మన్ డా. మంద రంజిత్లు హాజరై రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శనలో పెట్టినటువంటి ప్రాజెక్టులను తిలకించి విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు చిన్ననాటి నుంచి చిన్నచిన్న ప్రయోగాలు చేసి దేశ అభివృద్ధికి బాటలేయాలని కోరారు.విద్యార్థుల్లో సైన్స్ ఫెయిర్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారిలో పరిశోధనాత్మకతను వెలికి తీస్తున్నందుకు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. అదేవిధంగా మండల కేంద్రంలో పట్టణ స్థాయి విద్యను అందిస్తూ, డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేయటం చాలా ఆనందించదగ్గ విషయం అన్నారు. అనంతరం జెఎన్‌టియుహెచ్ జెఎసి చైర్మన్ డా. రంజిత్ మంద మాట్లాడుతూ విద్య అనేది కేవలం ఉద్యోగానికి సాధనం కాదని, అది వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే శక్తి, ఆలోచనా విధానాన్ని మలిచే ప్రక్రియ అని, సమాజాన్ని మార్పు దిశగా నడిపించే సాధనం అని పేర్కొన్నారు.శాస్త్ర విజ్ఞానం అనేది ప్రశ్నించే ధైర్యాన్ని పెంపొందిస్తుందని, సందేహించే మనసే ఆవిష్కరణలకు పునాది అవుతుందని వివరించారు.ప్రస్తుత తరంలో పోటీ ఎంత పెరిగిందో, ఆ పోటీలో నిలవాలంటే గుణాత్మక విద్య, క్రమశిక్షణ, నిరంతర సాధన ఎంత అవసరమో విద్యార్థులకు స్పష్టంగా చెప్పారు. అనంతరం సైన్స్ ఫెయిర్ లో ఏర్పాటుచేసిన విద్యార్థుల ప్రాజెక్టులను తిలకించి అభినందించారు.విద్యారంగంలో తనదైన ముద్ర వేసుకుంటున్న స్కూల్ ఛైర్మన్ హుస్సేన్ , కరస్పాండెంట్ కృష్ణప్రసాద్లని అభినందించారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎప్పుడు అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు హరిత ఫౌండేషన్ ద్వారా ఆర్.ఓ. నీటి ప్లాంట్‌ను స్పాన్సర్ చేయిస్తానని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, వెంకన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, బేతాళపాడు సర్పంచ్ మహేష్, నాయకులు వళ్ళోజి రమేష్, కిషన్, భవిష్య కళాశాల కరస్పాండెంట్ రాంరెడ్డి, ప్రైవేటు విద్యాసంస్థల జిల్లా సెక్రటరీ, సెయింట్ పీటర్స్ మోడల్ స్కూల్ కరెస్పాండెంట్ జోహార్ జో, సాయి ఎక్సలెంట్ పాఠశాల డైరెక్టర్లు ఆరెబోయిన నాగలక్ష్మి, జక్కుల శివకుమారి, ఉపాధ్యాయులు నాగరాజు, అనిత, అశోక్, నభీన, దుర్గ భవాని, సత్యవతి, రమేష్, ఉదయభాను, పావని, కళ్యాణి, ప్రశాంతి, భార్గవి, నందిని, అరుణ, స్వాతి, త్రివేణి, శిరీష, రిచిత, అరుణ, రమాదేవి, సౌజన్య, హైమావతి, శాంతమ్మ, భాస్కర్, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విజ్ఞాన దినోత్సవం



**టి మీడియా , ఫిబ్రవరి 28 , ఖమ్మం రూరల్** :భారత్ దేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 నీ జాతీయ విజ్ఞాన దినోత్సవంగా (సైన్స్) జరుపుకుంటారు దీనికి మూలం రామున్ ఎఫెక్ట్ ను కనిపెట్టిన చంద్రశేఖర్ వెంకట రామన్ 28-2-1928 తన పరిశోధన ఫలితాన్ని ధృవపర్చుకున్నాడు. ఆయన ఈ పరిశోధన ఫలితాన్ని ధృవపరిచిన రోజును(ఫిబ్రవరి 28) నేషనల్ సైన్స్ డే గా జరుపుకుంటారు, అందులో భాగంగానే ఖమ్మం రూరల్ మండలంలోని కేరళ స్కూల్, ఎ బి సి స్కూల్ ,బీ బీ ఎం స్కూల్ , రైజింగ్ కిడ్స్ స్కూల్, శాలూం స్కూల్ ,న్యూ శ్లోక స్కూల్ లోని పిల్లలు ఈ రోజు ఫిబ్రవరి 28 న జం రామన్ గారి రామన్ ఎఫెక్ట్ ను పురస్కరించుకొని నిర్వహించిన సైన్స్ ఎక్స్పో కార్యక్రమంలో 1వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదివే పిల్లలు తమ తమ ప్రాజెక్ట్ వర్క్ లను చాలా అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టి సొంతంగా తయారు చేసిన వివిధ రకాల వర్కింగ్ మోడల్స్ ప్రయోగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాలలోని ఉపాధ్యాయులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నతనం నుండే శాస్త్రీయ దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలని, మూఢనమ్మకాలకు దూరంగా ఉండి ప్రతి విషయాన్ని



విజ్ఞానంతో ఆలోచించి వారిలోని సృజనాత్మకతను వేలికితీసి సమాజానికి ఉపయోగపడేలా చేయాలని చెప్పడం జరిగింది.



# షైన్ ఇండియా స్కూల్ లో ఘనంగా సైన్స్ డే వేడుకలు






**టీ మీడియా ఫిబ్రవరి28 ,ఖమ్మం:** నగరం రాపర్తినగర్ లోని షైన్ ఇండియా స్కూల్ లో ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఘనంగా సైన్స్ ఎక్స్పో ని నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమం ను ఖమ్మం నగర మేయర్ పునకొల్లు నీరజ గారు,ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ గారు,ఖమ్మం జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుర్రం కాంతారావు గారు ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ మేదరమెట్ల అనిల్ కుమార్ గారు ప్రారంభించారు..ఈ సందర్భంగా మేయర్ పునకొల్లు నీరజ మాట్లాడుతూ ఇలాంటి సైన్స్ ఎక్స్పో లు పిల్లలలో అంతర్గతంగా దాగివున్న నైపుణ్యాలను, సృజనత్మాకత ను పెంపొందిస్థాయని తద్వారా వారిలో ఆత్మస్థైర్యం పెరుగుతుంది అని పేర్కొన్నారు..పాఠశాల లో చదువుతున్న 335మంది విద్యార్థులు తాము రూపొందించిన ప్రాజెక్ట్ లను ప్రదర్శించి వాటి ప్రాధాన్యతను వివరించారు..ఈ కార్యక్రమం లో షైన్ ఇండియా స్కూల్ చైర్మన్ తాళ్లూరి సృజన్ కుమార్,కరెస్పాండెంట్ తాళ్లూరి ఉషారాణి,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ ప్రాజెక్ట్ లను సందర్శించి రేటింగ్ ఇవ్వడం జరిగింది.

# గౌతమి కాన్సెప్ట్ పాఠశాలలో ఘనంగా సైన్స్ డే



**టి మీడియా,ఫిబ్రవరి 28, తిరుమలాయపాలెం** : తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని పిండి ప్రోలు గౌతమి కాన్సెప్ట్ స్కూల్ మండల లోని పాఠశాలలో శనివారం సైన్స్ దినోత్సవ వేడుకలుఅత్యంతఉత్సాహంగాజరిగాయి.పాఠశాల కరస్పాండెంట్ ఉడుగు ఉపేందర్ , ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు తమ సృజనాత్మకతను చాటుకున్నారు.ఈ కార్యక్రమం లో ఆకట్టుకున్న ఆహార స్టాళ్లు..,ఆశ్చర్యపరిచిన సైన్స్ నమూనాలు విద్యార్థులు స్వయంగా సిద్ధం చేసిన వివిధ రకాల సంప్రదాయ ఆహార పదార్థాల స్టాళ్లు సందర్శకులను విశేషంగాఆకట్టుకున్నాయి.వీటితో పాటు సైన్స్ ప్రాజెక్టులు,విజ్ఞాన ప్రయోగ నమూనాలను విద్యార్థులు ప్రదర్శించి,వాటి పనితీరును వివరించిన తీరు అందరినీ ఆశ్చర్యపరిచింది.

ఈసందర్భంగాప్రధానోపాధ్యాయులు ఉడుగు అప్పారావు మాట్లాడుతూ, అధికంగా జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల ఊబకాయం,పోషకాహార లోపం వంటిఆరోగ్యసమస్యలు తలెత్తుతాయని హెచ్చరించారు. ప్రతి విద్యార్థి ఇంటి వంటకే ప్రాధాన్యత ఇవ్వాలని, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లనుఅలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికార విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించిఅభినందించారు.చిన్న వయసులోనే ఇటువంటి శాస్త్రీయఆలోచనా దృక్పథాన్ని,సృజనాత్మకతనుప్రదర్శించడం అభినందనీయమనికొనియాడారు. విద్యార్థులుభవిష్యత్తులో శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలనుఅధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులలు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**టీ మీడియా. ఫిబ్రవరి 28. తిరుమలాయపాలెం** : ఖమ్మం లో వెలుగుమట్ల ప్రాంతంలో భూదాన భూమిలో అనేకమంది నిర్వాసితులు గూడును ఏర్పాటు చేసుకొని నివాసముంటున్నారు. ఎలాంటి ముందస్తు హెచ్చరికలు,నోటీసులు గాని ఇవ్వకుండా 24వ తారీఖు నాడు తెల్లవారుజామున బుల్డోజర్లు,జెసిపిలతో ప్రభుత్వ అండ బలంతో పేదల ఇండ్లను కూల్చివేయడం జరిగింది. దీనిని నిరసిస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ దశల వారి ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమైయింది శనివారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ మాట్లాడుతూలి రాష్ట్ర ముఖ్యమంత్రి కి కంట్లో నలుసు పడ్డ విషయం మన మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి తెలుసు అట్లాంటి మంత్రి చలామణి చేస్తున్న జిల్లా కేంద్రంలో పేదల భూములు పేదల ఇండ్లు బుల్డోజర్ లో జెసిపిలో పెద్దపెద్ద యంత్రాలతోని నేలమట్టం అవుతుంటే తమ గోడును వినిపించుకోకుండా అధికార బలంతో పోలీసు వారితో పేద ప్రజలను నెట్టివేయడం జరిగింది.. తక్షణమే పేద ప్రజలకు తక్షణ సహాయం కింద లక్ష రూపాయలు అందించాలని ఇళ్లను కోల్పోయిన నిరుపేదలను గుర్తించి అదే స్థలంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ డిమాండ్ చేస్తుందని వారు అన్నారు. పేద ప్రజలను పాశవికంగా దుర్మార్గంగా స్థలంలో లేకుంట ఖాళీ చేయించడం అప్రజాస్వామికమని వారు అన్నారు.ఈ కార్యక్రమం లో న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు పోలేపొంగు నాగయ్య,వీరాస్వామి, నగేష్, బింగి శ్రీను, రామకృష్ణ,సుధా, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్‌డేలో సృజనాత్మకత చాటిన బ్రిలియంట్ విద్యార్థులు

**టీ మీడియా,ఫిబ్రవరి28, సింగరేణి (కారేపల్లి) :** కారేపల్లి బ్రిలియంట్స్ స్కూల్‌లో శనివారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. సైన్స్ ఫేర్‌లో విద్యార్థులు తన సృజనాత్మకతను చాటుతూ వర్కింగ్ మోడల్స్‌ను ప్రదర్శించారు. అగ్ని విస్పోటనం, వర్షపునీటి సంరక్షణ, సోలార్ ఎనర్జీ వినియోగం, మాగ్నెటిజం వంటి మోడల్స్ ఆకట్టుకోవటంతో పాటు అలోచింపచేశాయి. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వరరావు మాట్లాడుతూ సైన్స్ మన దైన దిన జీవితంలో ఒక భాగమన్నారు. విద్యార్థులు ప్రశ్నించటం,సోధించటం, అలోచించటం తోనే విజ్ఞానం సమపార్జన సాధ్యమన్నారు. శాస్త్రీయ చైతన్యం తో సమాజంలో మూఢ విశ్వాసాలు తుదముట్టించవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వింజిమన్, షైనీ, ఇందిర, సరోజా, మౌనిక, ముంతాజ్, ఉమారాణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీనిధిలో 4 కోట్ల అవకతవకలు?

అధికారిక ధృవీకరణ రావాల్సి ఉంది. ఈ వార్తలు వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో కిందిస్థాయి సిబ్బంది గ్రామాల్లో మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. ఆరోపణలు బయటకు రాకుండా చర్చలు జరుగుతున్నాయన్న ప్రచారం కూడా సాగుతోంది. అయితే దీనిపై స్పష్టమైన ఆధారాలు బయటకు రావాల్సి ఉంది. ఆరోపణల నేపథ్యంలో ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలు వెల్లడించాలని గ్రామస్తులు, సంఘ సభ్యులు కోరుతున్నారు. నిధుల వినియోగంపై పూర్తి స్థాయి ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులను సంప్రదించగా, ఫిర్యాదులు అందినట్లయితే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిబంధనల ఉల్లంఘన తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# శ్రీరామనవమికు పక్కా ఏర్పాట్లు

ఏరియా ఆసుపత్రిలో అత్యవసర విభాగాలను అందుబాటులో ఉంచాలని సూచించారు.అగ్నిమాపక శాఖ వారు అవసరమైన ఫైర్ సేఫ్టీ పరికరాలతో సిద్ధంగా ఉండాలని, పోలీస్ మరియు ట్రాఫిక్ విభాగాలు సమన్వయం చేసుకొని వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక సెక్టార్లను ఇప్పుడే ఖరారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భక్తుల వసతి కోసం ఆన్‌లైన్ బుకింగ్, టికెట్ విక్రయాల ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని, ఉత్సవ విధుల్లో పాల్గొనే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని తెలిపారు. ఏర్పాట్లలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, ఎక్కడా ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా భక్తులకు భక్తి పరిపూర్ణమైన అనుభూతిని అందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



## గోవింద్‌తండా పాఠశాలకు మైక్ వితరణ

**టీ మీడియా,ఫిబ్రవరి28, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి మండలం గోవింద్‌తండా ప్రభుత్వ పాఠశాలకు ఆదే గ్రామానికి చెందిన బర్మావత్ కోటేశ్వరరావు (కోటి) మైక్, మౌత్ స్పీకర్‌ను వితరణ చేశారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో దాత బర్మావత్ కోటేశ్వరరావు మైక్, మౌత్ స్పీకర్‌ను పాఠశాల హెచ్‌ఎం కే.రవి కి అందజేశారు. ఈసందర్భంగా దాతను హెచ్‌ఎం రవి అభినందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహిస్తే వారు ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. పాఠశాల ఉన్నతికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయురాలు దేవిక, గ్రామపెద్దలు పాల్తియా వీరన్న, పులిబుజ్జ జానయ్య, బర్మావత్ లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.



## కస్తూర్బా లో ఘనంగా సైన్స్ డే



**టీ మీడియా,ఫిబ్రవరి28, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి కస్తూర్బా విద్యాలయంలో జాతీయ సైన్స్ డే సంధర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. విద్యార్థులు మూఢనమ్మకాలు, సైన్స్ ప్రాముఖ్యతను తెలియజేస్తూ చేసిన సంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.విద్యార్థుల చేతులపై సైన్స్ సంబంధించిన చిత్రాలను మేహందిగా పెట్టుకున్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ జీ.ఝాన్సీసౌజన్య అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కే.కవిత, జీ.విజయమమత, స్వాతి, అన్నపూర్ణ, షాహిన్ బేగం, విజయలక్ష్మి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



## సామూహిక సీమంతం, అక్షరాభ్యాసాలు

**టీ మీడియా ఫిబ్రవరి 28,తిరుమలాయపాలెం:**తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ సెక్టార్ మహ్మదాపురం గ్రామపంచాయతీ శివారు బోడ తండా.గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం.గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. మహ్మాధపురం. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బోడా మంజు , సీడీపీవో కవిత, .హజరయ్యారు. పిల్లలకు అక్షరాభ్యాసాలు, గర్భిణీలకు ఒడి నింపి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా, సర్పంచ్ గోడ మంజు, సిడిపిఓ కవిత మాట్లాడుతూ పౌష్టికాహారం ఆవశ్యకతపై వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. గర్భిణిగా ఉన్న సమయం నుంచి బిడ్డ పుట్టేవరకు టీకాలు ఇవ్వడం, కాన్పు జరిగేంత వరకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో . సెక్టర్ సూపర్వైజర్ లక్ష్మి, ప్రాథమిక పాఠశాల, హెచ్‌ఎం భారతి ,గ్రామ పంచాయితీ కార్యదర్శి ప్రేమ్ నాయక్, మరియు, శ్రీలక్ష్మి ఏఎన్‌ఎం రేఖ ఇందిరా, ఏ డబ్ల్యు టి శ్వేత, సారిక, జయమ్మ, ఆశ,పూలమ్మ, అంగన్వాడి టీచర్లు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా సామాజిక, ఆర్థిక సర్వే

చేపడతామన్నారు. సర్వే కు సంబంధించిన వ్యక్తులు, వారి వారి గ్రామాల్లో అందుబాటులో ఉండి, సామాజిక, ఆర్థిక సర్వేకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.